**తెలంగాణ ప్రభుత్వం**

**మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ:: కరీంనగర్ జిల్లా**

**కరీంనగర్ జిల్లాలో అంగన్ వాడీ టీచర్ ల భర్తీకై నోటిఫికేషన్**

**నోటిఫికేషన్ నెం:** A1/1124/2026-27 **తేది:** 31-07-2026

# నోటిఫికేషన్

కరీంనగర్ జిల్లాలోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ పరిధిలో గల ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ లు, గంగాధర, హుజురాబాద్, కరీంనగర్ రూరల్, కరీంనగర్ అర్బన్ పరిధిలోని అంగన్ వాడీ టీచర్ ఖాళీలు భర్తీ చేయుటకు అర్హులైన మహిళ అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరడమైనది.

**ముఖ్యమైన తేదీలు**

- **దరఖాస్తు ప్రారంభ తేది:** 01/08/2026
- **దరఖాస్తు చివరి తేది:** 15/08/2026 సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు చేసుకోగలరు. ఖాళీలు, విద్యార్హతలు మరియు ఇతర వివరములకు **http://wdcw.tg.nic.in** వెబ్ సైట్ లో పొందగలరు.

**ఖాళీల వివరాలు:-**

| క్రమ సంఖ్య | ప్రాజెక్ట్ పేరు | అంగన్ వాడీ టీచర్ ఖాళీ పోస్టుల సంఖ్య |
|---|---|---|
| 1 | గంగాధర | 20 |
| 2 | హుజురాబాద్ | 16 |
| 3 | కరీంనగర్ (రూరల్) | 16 |
| 4 | కరీంనగర్ (అర్బన్) | 8 |
| | మొత్తం | 60 |

**అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు**

- విద్యార్హత : అభ్యర్థినిలు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లేదా 12 వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
- వయస్సు: 01/07/2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండవలెను.
- స్థానికత: అభ్యర్థి సంబంధిత అంగన్వాడి కేంద్ర పరిధి వార్డ్/ డివిజన్ ( అర్బన్ పరిధిలో), గ్రామపంచాయతీ ( రూరల్ ఏరియాలో) చెందిన స్థానికురాలయి ఉండాలి.
- ఎస్సీ / ఎస్టి సబ్ ప్లాన్ కింద ఎస్సీ/ ఎస్టి వర్గానికి కేటాయించిన అంగన్వాడి టీచర్ పోస్ట్ లకు అదే గ్రామ పంచాయతీలోని ఆవాసాల / గ్రామాలకు చెందిన అభ్యర్థినిలు మాత్రమే అర్హులు
- https://wdcw.tg.nic.in/ అను వెబ్ సైట్ నందు మాత్రమే అప్లై చేయవలెను.
- సి.డి.పి.ఓ/DWO/ప్రజావాణి/పోస్ట్/ఈ మెయిల్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు.

**అభ్యర్థినిలు ఎంపిక క్రింది ప్రమాణాల ఆధారంగా జరుగుతుంది.**

1. ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ – 70 మార్కులు
2. ప్రత్యేక కేటగిరీలు: వితంతువు – 5 మార్కులు, అనాధలు – 10 మార్కులు, దివ్యాంగులు – 5 మార్కులు
3. జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ – 10 మార్కులు

ఈ నోటిఫికేషన్ రద్దుపరుచుటకు గానీ, మార్పులు చేయుటకు గానీ జిల్లా కలెక్టర్/ చైర్మన్, కరీంనగర్ గారికి పూర్తి అధికారము కలదు.

సం/-
జిల్లా కలెక్టర్/ చైర్మన్
జిల్లా స్థాయి సెలక్షన్ కమిటీ కరీంనగర్ జిల్లా

//f.b.o.//

జిల్లా సంక్షేమ అధికారి,
మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ,
కరీంనగర్ జిల్లా

తెలంగాణ ప్రభుత్వం

మహిళలు, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, కరీంనగర్ జిల్లా

శ్రీమతి ఎం.సరస్వతి
మహిళలు, పిల్లలు, దివ్యాంగుల
మరియువయోవృద్ధుల శాఖ,
కరీంనగర్ జిల్లా నుండి.

శ్రీయుత కమీషనర్,
పౌరసంబంధాల శాఖ అధికారి,
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ గారికి.

ఆర్యా,

**లేఖ సంఖ్య : ఎ /1124/2026-27, తేది:31.07.2026**

విషయం: మహిళ శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ - - కరీంనగర్ జిల్లాలోని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు, గంగాధర (20), హుజురాబాద్ (16), కరీంనగర్ రూరల్ (16) మరియు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు కరీంనగర్ అర్బన్ (08) ఖాళీగా ఉన్న అంగన్ టీచర్ల నియామకము కొరకు -పేపర్ నోటిఫికేషన్ ప్రచురణ –గురించి – విజ్ఞప్తి.

&&&

పైన విషయమును అనుసరించి, శ్రీయుత జిల్లా కలెక్టర్, కరీంనగర్ జిల్లా గారు మహిళలు, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖలోని ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు, గంగాధర (20), హుజురాబాద్ (16), కరీంనగర్ రూరల్ (16) మరియు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు కరీంనగర్ అర్బన్ (08) ఖాళీగా ఉన్న అంగన్ టీచర్ల నియామకము కొరకు సంబంధించి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వడానికి అనుమతి ఇవ్వడము జరిగినది.

కావున ఇట్టి విషయమై, శ్రీయుత కమీషనర్, పౌరసంబంధాల శాఖ అధికారి, హైదరాబాద్ గారిని కోరునది ఏమనగా పేపర్ నోటిఫికేషన్ ను లీడింగ్ న్యూస్ పేపర్ లో ఇవ్వగలరని కోరడమైనది. Size: Mminimum x Mminimum (సంబంధించిన పేపర్ నోటిఫికేషన్ జతచేయదమైనది). తదనంతరం బిల్లు సమర్పించినచో చెక్ ద్వారా అమౌంట్ చెల్లించబడును.

తమ విశ్వసనీయురాలు,

జిల్లా సంక్షేమ అధికారి,
మహిళలు, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ,
కరీంనగర్ జిల్లా.

<u>దీని ప్రతిని:</u> శ్రీయుత సంచాలకులు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్ గారికి తగు సమాచార నిమిత్తం సమర్పించడమైనది.